తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 26-03-2024 | పేజీల్-12

# గొర్రెల స్కామ్‌లో ముమ్మర దర్యాప్తు

## మూడోరోజు కొనసాగిన విచారణ

హైదరాబాద్,మార్చి25: గొర్రెల స్కామ్ కేసులో ఏసీబీ విచారణ ముమ్మరంగా సాగుతోంది. సోమవారం ఉదయం బంజారాహిల్స్ ఏసీబీ ప్రధాన కార్యాలయంలో మూడో రోజు విచారణ ప్రారంభమైంది. జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను మూడో రోజు ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. గొర్రెల స్కామ్‌కు సంబంధించి ఇద్దరి స్టేట్మెంట్‌ను అధికారులు రికార్డ్ చేశారు. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖలోని మరికొందరి పాత్రపైనా ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రైవేట్ కాంట్రాక్టర్ మొయిదుద్దీన్‌కు.. నిందితులకు గల సంబంధాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. సుమారు రెండు కోట్ల పది లక్షల రూపాయలను బినామీ ఖాతాల్లోకి దారి మళ్లించినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. మిగతా 2లో..



# రాడిసన్ బ్లూ కేసు

## తప్పుడు వార్తలు రాసిన వారిపై దావా

హైదరాబాద్,మార్చి25: రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన డ్రగ్స్ కేసులో తప్పుడు వార్తలు ప్రసారం చేసిన 16 మీడియా సంస్థలకు రాజేంద్ర ప్రసాద్ పాకాల లీగల్ నోటీసులు పంపారు. ఒక్కో మీడియా సంస్థపైన

మిగతా 2లో..

# గట్టి వార్నింగ్..

## కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరం..

### పార్టీ నిర్ణయాలపై తప్పుడు ప్రకటనలు

### ఉపేక్షించబోమని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి25: కాంగ్రెస్ నిర్ణయాలను విమర్శిస్తూ మీడియాకు ఎక్కుతున్న నేతలకు కాంగ్రెస్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇలా విమర్వలకుద ఇగేవారిని ఉపేక్షించబోమని తెలిపింది. ఏదైనా పర్టీ వేదికలపైనే మాట్లాడాలని సూచించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి 3 నెలలు తిరక్కుండానే ఆ పార్టీలో అసమ్మతి రాగాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల టికెట్లను ప్యారాచుట్ నేతలకు కేటాయించడాన్ని సీనియర్లు తప్పుబడుతున్నారు. మొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎల్ నిరంజన్ అధిష్టానానికి ఫిర్యాదు చేయగా, మిగతా 2లో..




# భద్రాద్రిలో కళ్యాణోత్సవ శోభ

## అత్యంత వైభవంగా వేడుకలు ప్రారంభం

## ఏప్రిల్ 17న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

భద్రాచలం,మార్చి 25: భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాముల కళ్యాణ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆ నీలిమేఘశ్యాముడు సోమవారం పెళ్లి కొడుకు అయ్యాడు. కళ్యాణ పనుల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో డోలోత్సవం, మిగతా 2లో..





## రాజన్న ఆలయానికి

# పోటెత్తిన భక్తులు

వేములవాడ,మార్చి25: రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం సందర్భంగా భారీగా భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారికి కోడె మొక్కలు చెల్లిస్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవాళ హెూలీ పండుగ సెలవు దినం కావడంతో.. భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు

రాజన్న ఆలయానకిఇ భక్తులు అధిక సంఖ్యంలో తరలివచ్చారు.

దీంతో ఆలయ పరిసర ప్రాంతం అంతా కోలాహలంగా మరింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి. రాజన్న భక్తులు ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు తర మొక్కులు చెల్లింఉకున్నారు. ప్రతి రోజు వేములవాడ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే భక్తులు వేల సంఖ్యలో రాస్తుండటంతో ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఇవాళ హెూలీ పండుగ సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

# ఎర్రబెల్లి బెదిరించి 50 లక్షలు గుంజాడు

## సిఎం రేవంత్‌కు వ్యాపారి ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి25: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి శరణ్ చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయాకర్ రావు తనను అక్రమంగా నిర్బంధించి తన సమీప బంధువు విజయ్ పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజులపాటు తనను అక్రమంగా నిర్బంధించడమే కాకుండా... మిగతా 2లో..



## వీధి నాటకాలతోనే ఆధ్యాత్మికతపై అవగాహన పెంపొందుతుంది

- ఎదిరలో ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వీధి నాటకం

- దాతలు గడ్డమీది రాజు, జక్కని రవికుమార్, దానపొల్ల సురేందర్‌లకు సన్మానం




నందిగామ, మార్చి 25(ప్రజాజ్యోతి): పురాతనమైన కళలకు, ఆచార్య వ్యవహారాలకు పుట్టినిల్లు మన భారతదేశం.. కానీ నాగరికత సమాజంలో రోజురోజుకు అలాంటి ఆచార్య వ్యవహారాలు, కళలు కనుమరుగవుతూ వస్తున్నాయి. ఇలాంటి తరుణంలోని న రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడా మండల పరిధిలోని ఎదిర గ్రామంలో గ్రామస్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వీధి నాటకాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో నాలుగైదు రోజులుగా ఈ వీధి నాటకం కొనసాగింది. ఈ సందర్భంగా వీధి నాటకాన్ని ప్రోత్సహించడానికి గడ్డమీది రాజు, జక్కని రవికుమార్, దానపొల్ల సురేందర్ లు వీధి నాటక నిర్వాహన కోసం ఆర్థిక సహాయం అందజేశారు. వివిధ పాత్రల్లో గ్రామానికి చెందిన పలువురు అలరిస్తూ అలనాటి ఆధ్యాత్మిక భావాలను శ్రీ వెంకటేశ్వర స్వామి మహత్యాన్ని చక్కటి వేషాధారణ, పాటలతో వివరించారు. వీధి నాటకాల ద్వారా గ్రామాల్లో చారిత్రాత్మకమైన ఆధ్యాత్మిక భావాలను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వాటిని అనుసరించడానికి వీలు ఏర్పడుతుంది. వినడం కన్నా చూడడం ద్వారానే మనిషి అత్యధికంగా అర్థం చేసుకొని మసులుకోగలడన్న సిద్ధాంతాలకు అనుగుణంగానే ఈ వీధి నాటకాలు పుట్టుకొచ్చాయి. ప్రతి గ్రామంలో ఇలాంటి వీధి నాటకాలను ప్రోత్సహించాలని దాతలు గ్రామ పెద్దలు కోరారు. ముగింపు సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన వీరిని పాత్రధారులు గ్రామస్తులు సన్మానించారు.

## రంగులమయమైన ఆనందాల హోలీ కేళి

- హోలీ సంబరాల్లో వెల్లివిరిసిన ఆనందం



ఇబ్రహీంపట్నం, మార్చి 24 (ప్రజాజ్యోతి): హోలీ పండుగ పురస్కరించుకొని చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరిపై మరొకరు ఆప్యాయతను కనబరుస్తూ రంగులు చల్లుకోవడంతో నియోజకవర్గంలో హోలీ పండుగకు మరింత ప్రత్యేకత సంతరించుకున్నది. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు ఇందూ అరణ్య పల్లవి అపార్ట్ మెంట్స్ లో స్థానిక కౌన్సిలర్లు తోండాపు రోహిణి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రకృతి ప్రసాదించిన అన్ని రంగులతో ఆనందదాయకమైన జీవితాన్ని గడపాలని, ప్రజల జీవితాల్లో ఆనందోత్సవాలు, నూతన ఉత్తేజం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆమె ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ సంబురాల్లో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కిరాణ షాపుల్లో మద్యం అమ్మకాలు

- ఈర్లపల్లి కందవాడ గ్రామాల్లో

ఎస్ఓటి పోలీస్‌ల తనిఖీ మూడు షాపులపై కేసు నమోదు




చేవెళ్ల మార్చి 25 (ప్రజా జ్యోతి): ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎస్ఓటి చేవెళ్ల పోలీసులు చేవెళ్ల మండలంలోని ఈర్ల పల్లి కందవాడ గ్రామాలలోనీ కిరాణా షాపుల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈర్ల పల్లి గ్రామం మల్లేశం కిరాణం షాపులో 9.72 లీటర్లు కందవాడ గ్రామంలోని జైశ్రీరామ్ కిరాణా షాపులో 6.3 లీటర్లు ఇదే గ్రామంలోని శివ పార్వతి కిరాణా షాపులో 5.33 లీటర్లు మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ లో నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఈ మూడు కిరాణా షాప్ ల యజమానులపై కేసు నమోదు చేశామన్నారు. గ్రామాలలో కిరాణ షాపుల్లో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కిరణ షాప్ యజమానులను హెచ్చరించారు.

## భాస్కర్ గుప్తాకు జాతీయ సేవారత్న పురస్కారం



హైదరాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి) : తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు వివిధ వ్యాధుల నివారణకై ఉచిత శిబిరాలు గత 25 సం.లుగా నిర్వహించి రోగ రహిత సమాజం కోసం కృషి చేస్తున్న ప్రముఖ ఫార్మసిస్ట్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ లైన్స్ క్లబ్ జోనల్ మాజీ చైర్మన్ డాక్టర్ కటకం భాస్కర్ గుప్తాకు ఈ ఏడాది రాష్ట్రం నుండి ఒకరికి ఇచ్చే జాతీయ సమాజరత్న అవార్డు-2024ను హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు ఘనంగా సన్మానించి అందజేశారు. డాక్టర్ బోయిని జగన్మోహన్, డాక్టర్ రమిల సీతారాం కుమార్, బత్తుల హేమంత్, కో-ఆర్డినేటర్ నవ్య పాల్గొన్నారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన పెద్దిరెడ్డి రాజా



హైదరాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి) : స్నేహం, సద్భావం అనే రంగులు కలగలిసిన ఈ పండుగ మీ అందరి జీవితాలలో కొత్త శక్తిని ఉత్సాహాన్ని తీసుకురావాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని సీనియర్ రాజకీయవేత్త పెద్దిరెడ్డి రాజా అన్నారు. హోలీ సంబరాలను తన నివాసం ముందు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల కార్యక్రమంలో పెద్దిరెడ్డి భారతి, పిసిసి రాష్ట్ర నాయకులు నేరెళ్ల మధు గౌడ్, పెద్దిరెడ్డి కళ్యాణ్, కొండ గడుపుల సూరయ్య, భూక్య రాజ్ నాయక్, కొండ రాజేష్ గౌడ్, గోపగాని గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దేశంలో ఉన్న కుటుంబ సభ్యులందరికీ ఈ సందర్భంగా హోలీ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు.

## వాహనాన్ని నిర్లక్ష్యంగా నడపడం వలన వ్యక్తి మృతి



చేవెళ్ల మార్చి 25(ప్రజా జ్యోతి): వాహనాన్ని అజాగ్రత్తగా నడిపిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గత మూడు నెలల క్రితం బామన్ పోయామి తండ్రి: బుదు పోయామి వయసు 19 వృత్తి హెల్పర్ ఛత్తీస్ గర్ నుండి కొంత మందితో కలిసి బ్రతుకు దెరువు కోసం చేవెళ్ల గ్రామానికి వచ్చారు. వెంకటేశ్వర బోర్ వెల్స్ నందు లేబర్స్ హెల్పర్స్ గా పని చేస్తు జీవిస్తున్నారు. ఎప్పటిలాగే మార్చి 24న ఉదయం 04:30 గంటలకు దేవుని ఎర్రవల్లి గ్రామ శివారులోని ఎదిరే యాదయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో బోర్ వేయడానికి వెళ్ళినారు. ఆ సమయంలో బామన్ పోయామి తనకు నిద్ర వస్తుందని అదే భూమిలో కొద్ది దూరంలో పడుకున్నడు. ఆ విషయం తెలియని బోర్ వెహికల్ నెం. టీ ఎస్ 07హెచ్ బి 2257 యొక్క డ్రైవర్ సురకంటి రవీందర్ రెడ్డి వాహనాన్ని అజాగ్రత్తగా నిర్లక్ష్యం బామన్ పోయామి పై నుండి బండిని వెనుకకు తీయగా అతను అక్కడిక అక్కడికక్కడే మరణించినారు. ఇట్టి విషయమై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా హోలీ సంబరాలు



తొగుట మార్చ్25 (ప్రజాజ్యోతి): హోలీ పండుగ సందర్భంగా తొగుట మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హోలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు సోమవారం చిన్నారులు యువకులు, మహిళలు పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అలాగే రసాయనిక రంగులు చాలా వరకు నిషేధించారు. కేవలం రంగులు మాత్రమే చల్లుకోవడం విశేషం అలాగే తొగుట మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హోలీ ఉత్సవాలలో పాల్గొన్నారు రంగుల పండుగ హోలీ అంటే అందరికీ ఎంతో ఉత్సాహం చిన్న పెద్ద అనే తారాతమ్యం లేకుండా వివిధ రంగులను స్నేహితులపై కుటుంబ సభ్యుల బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ ఈ పండుగ పాల్గొన్న శుద్ధ పౌర్ణమి నాడు వస్తుంది రాష్ట్రంలో కాముని దహనం నిర్వహిస్తారు హోలీ పండుగను రంగులను వరసైన వారి మీద చల్లుతూ ఉత్సాహంతో సంతోషంతో గడుపుతుంటారు ఈ వేడుక రాబోయే ఆనందకర వసంత ఋతువుకు స్వాగత సన్నాహానే హోలీ పండుగ పెద్దవాళ్లకు భక్తిని పంచుతూ చిన్నారులకు యువతకు ఆనందాన్ని చేకూర్చుతూ వినోదాల సంబరాలను పంచిపెడుతుంది

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు ను అరెస్టు చేసిన పోలీసులు

– వాహనాల తనిఖీలలో 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

– రాయపోల్ ఎస్సై రఘుపతిని పోలీస్ సిబ్బందిని అభినందించిన ఏసిపి పురుషోత్తం రెడ్డి




**రాయపోల్ మార్చి 25 (ప్రజా జ్యోతి):** గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉండి అసాంఘిక కార్యక్రమాలకు పాలుపడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు. పోలీస్ కమిషనర్ డా బి. అనురాధ ఆదేశానుసారం గంజాయి ఇతర మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ ఎస్ఐ రఘుపతి, తన సిబ్బందితో కలిసి ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు రాయపోల్ గ్రామ శివారు అనాజీపూర్, కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామి(21),కోనేరు మహేష్ బాబు(20), ఆరేపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాజు( 21), బాకీ రాజు (20),గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన పంజాల అనిల్ (25),దేవుని కృష్ణమూర్తి(25), అమిదిపూర్ గ్రామానికి చెందిన క్యామిడ్రి వంశీ(23) ఏడుగురు వ్యక్తులు 5 మోటార్ సైకిల్ పై అనుమానాస్పదంగా తిరుగుతూ,పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పట్టుకొని విచారించగా వారి వద్ద 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని విచారించగా అనాజిపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామి తన స్నేహితులతో కలసి భద్రాచలం కంది గూడెం కు వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయి తీసుకునివచ్చి పై ఆరుగురు నిందితులు అందరూ కలిసి కొంత సేవించి మిగిలిన గంజాయి అమ్మి డబ్బులు సంపాదించుకుందామని నిర్ణయించుకొని, సమానంగా పంచుకున్నారు. ఒక్కొక్క ప్యాకెట్ 10 గ్రాములు తయారు చేసి రూ.300 కు గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలలో అమ్మిదామని వెళ్లుచుండగా పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి 5 మోటర్ సైకిల్లు,7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.గ్రామాలలో హెూటల్లు, కళ్ళు డిపోలు,ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు కానీ కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు.వారి కదలికల పై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు.గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నందుకు రాయపోల్ ఎస్ఐ రఘుపతిని, సిబ్బందిని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై రఘుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నిఘ మరింత పెంచుతాం**

**ఎస్సై సీఐ లతీఫ్ ఎస్ఐ రఘుపతి**

రాయపోల్ మండలంలో వివిధ గ్రామాలలో గంజాయి ఎవరైనా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ లతీఫ్ ఎస్ఐ రఘుపతి తెలిపారు గంజాయి అమ్మిన కొనుగోలు చేసిన గంజాయి తాగుతున్న వారిపై ప్రత్యేక కట్టిన చర్యలు తప్పవని అదేవిధంగా మండలంలో గంజాయి అమ్మే వ్యక్తులు లేకుండా చేస్తామని ఆయన అన్నారు

## ఘనంగా హెూళీ సంబరాలు



**రాయపోల్ మార్చి 25 (ప్రజాజ్యోతి):** హెూళీ పండుగ సందర్భంగా మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాలలో హెూళీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు సోమవారం చిన్నారులు యువకులు, మహిళలు పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ హెూళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అలాగే రసాయనిక రంగులు చాలా వరకు నిషేధించారు. కేవలం రంగులు మాత్రమే చల్లుకోవడం విశేషం అలాగే రాయపోల్ మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హెూళీ ఉత్సవాలలో పాల్గొన్నారు రంగుల పండుగ హెూళీ అంటే అందరికీ ఎంతో ఉత్సాహం చిన్న పెద్ద అనే తారాతమ్యం లేకుండా వివిధ రంగులను స్నేహితులపై కుటుంబ సభ్యుల బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ ఈ పండుగ పాల్గొన్న శుద్ధ పౌర్ణమి నాడు వస్తుంది రాష్ట్రంలో కాముని దహనం నిర్వహిస్తారు హెూళీ పండుగను రంగులను వరసైన వారి మీద చల్లుతూ ఉత్సాహంతో సంతోషంతో గడుపుతుంటారు ఈ వేడుక రాబోయే ఆనందకర వసంత ఋతువుకు స్వాగత సన్నాహానే హెూళీ పండుగ పెద్దవాళ్లకు భక్తిని పంచుతూ చిన్నారులకు యువతకు ఆనందాన్ని చేకూర్చుతూ వినోదాల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు

# ఘనంగా హెూలీ వేడుకలు

**జగదేవపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి):** హెూలీ పండుగ సందర్భంగా జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో పెద్దలు, పిల్లలు, ప్రజాప్రతినిధులు హెూలీ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## హుస్నాబాద్‌లో ఘనంగా హెూలీ సంబరాలు





**హుస్నాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో సోమవారం హెూలీ పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా కుల మతాలకు అతీతంగా హెూలీ పండుగను స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆనంద కేరింతల మధ్య ఉత్సాహంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ నేపథ్యంలోనే పట్టణంలో నిర్వహించిన హెూలీ సంబరాలలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకట్ పాల్గొని పట్టణ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ సంబరాలలో భాగంగా కెమికల్ రంగులు వాడకుండా పౌడర్ రంగులనే వాడి ప్రజలు వారి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హెూలీ పండుగ రంగురంగుల సమ్మేళనం అని అలాగే ప్రజల జీవితంలో రంగులు వెల్లి విరియాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు అన్నారు. దేశవ్యాప్తంగా హెూలీ పండుగ అత్యంత వైభవంగా జరుపుకుంటామని ఈ నేపథ్యంలోనే తెలంగాణలో కాముడి పండుగగా హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటామని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పెరుమాండ్ల నర్సాగౌడ్ , పోతారం ( ఎస్ ) మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు గౌడ్, బిక్య నాయక్, గడిచి రమ , హుస్నాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు వల్లపు రాజు, పున్న సది లావణ్య, భూక్య సరోజన , వెన్న రాజు , పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, రజిత,బిజెపి పట్టణ అధ్యక్షుడు, సానిక కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో బిజెపి శ్రేణులు ఘనంగా హెూలీ సంబరాలను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

### జానపద కళాకారుడు కొంకుల్ల

## ఎల్లయ్యకు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పురస్కారం




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** తెలంగాణ జానపద ఆశ్రిత కళారూపాల్లో ఒకటైన గోత్రాల కళాకారుడు కొంకల్ల ఎల్లయ్యకు పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ పురస్కారం లభించింది. వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ప్రతి ఏడాది ప్రతిభ పురస్కారలతో సత్కరిస్తుంది. ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ కు చెందిన జానపద కళాకారుడు కొంకుల్ల ఎల్లయ్యను ఎంపిక చేసింది. ఈ నెల 28న హైదరాబాద్ లో వర్శిటీలో ఎల్లయ్య పురస్కారం సత్కరించి 20,116 నగగు పురస్కారాన్ని అందుజేయనున్నారు. తన తండ్రి నుండి వచ్చిన కళను డెబ్బైఅయిదు ఏటా కూడా కొడుకు సంతోష్ తోపాటు మరి కొందరి సహకారంతో జానపద కళా రూపాలు ప్రదర్శిస్తూ జీవితం గడుపుతూ ఉంటాడు. తన స్వస్థలం సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం లోని ఇబ్రాహీం నగర్ గ్రామానికి చెందిన కొంకుల్ల ఎల్లయ్య బృందం మున్నూరు కాపు, రెడ్డి, కమ్మ కాపు, చౌదరి, మొదలగు కులాల గోత్రాలు చెపుతూ కట్నం స్వీకరిస్తారు. సత్యహరిశ్చంద్ర, చెంచు లక్ష్మి, భక్త ప్రహ్లాద, సత్యవర్మ , గంగా కళ్యాణం మొదలగు జానపద కళా రూపాలు ప్రదర్శిస్తూ ఉన్నారు. వీరు తెలంగాణ ప్రాంతాల్లోనే కాకుండా..మహారాష్ట్రలోని తెలుగు వారు నివసించే ప్రాంతాల్లో కూడా వీరు కళా రూపాలని ప్రదర్శిస్తూ ఉంటారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందడం లేదు. ఈ జానపద గోత్రాల కళా రూపాలను ప్రదర్శిస్తూ..వాటిని కాపాడుతూ దయనీయమైన జీవితం గడుపుతున్నారు. ఇలాంటి కుటుంబాలు ఇబ్రాహీం నగర్ లో పన్నెండు కుటుంబాల వరకు ఉన్నాయి. వీరికి సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ వారు నగదు, పురస్కారం , వెన్నెల సాహితీ పురస్కారం మొదలగు పురస్కారాలు లభించాయి. తెలంగాణ రచయితల వేదిక మీద వీరు తమ కళారూపాన్ని ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతున్నారు. పొట్టి శ్రీ రాములు యూనివర్సిటీ పురస్కారం లభించిన సందర్భముగా తే.ర.వే.రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, వెన్నెల సాహితీ సంగమం సిద్దిపేట అధ్యక్షులు వంగర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్కపెల్లి యాదగిరి, వంగా గాలిరెడ్డి , అశోక్ రాజు, మహిపాల్, పిడిశెట్టి రాజు, మహేందర్, ఏసురాజు కవులు కళాకారులు, రచయితలు కొంకుల్ల ఎల్లయ్య బృందాన్ని అభినందించారు.

# ఈ వైకుంఠదామానికి పదేళ్లు



**జగదేవపూర్, మార్చి25(ప్రజాజ్యోతి):** చివరి మజిలీకి ఇబ్బందులు ఏర్పడకుండా గత ప్రభుత్వం గ్రామాల్లో వైకుంఠ గ్రామాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది వైకుంఠదామం నిర్మించి పదేళ్లు అయిన నేటికి నిరుపయోగంగానే పడి ఉంది. జగదేవపూర్ మండలం మునిగడప గ్రామపంచాయతీ మధిర గ్రామమైన గోపాల్ పూర్ గ్రామంలో 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామాల్లో వైకుంఠ గ్రామాలకు శ్రీకారం చుట్టింది. గోపాల్ పూర్ గ్రామంలో లక్షల నిధులతో నిర్మించిన వైకుంఠధామం నేటికీ నిరూపయోగంగానే పడి ఉంది. పూర్తిస్థాయిలో పనులు చేపట్టకపోవడంతో వినియోగంలోకి రాలేదు. వైకుంఠం చుట్టూ ముళ్ళపోదలు పిచ్చి మొక్కలు పెరిగాయి. నీటి సౌకర్యం వైకుంఠధామం చుట్టూ మొక్కలు పెంచలేదు. నిర్మించిన మరుగుదొడ్లు వృధాగా పడి ఉన్నాయి. పలుసార్లు వైకుంఠదామాన్ని గ్రామాన్ని వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. వెంటనే అధికారులు స్పందించి పడావుపడ్డ వైకుంఠధామాన్ని వినియోగం పోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వైకుంఠదామం వాస్తు ప్రకారం లేదని కొంతమంది గ్రామస్తులు చెప్పడం గమనార్హం.

# ఘనంగా హోలీ సంబరాలు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** హోలీ సంబరాలు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు సింగోజు జనార్ధన్ పబ్బతి పద్ధతి శ్రీనాకర్ రెడ్డి నర్సారెడ్డి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ మరియు హిందూ బంధువులందరికీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి మనిషి జీవితంలో ఆనందాల హరివిల్లు వెల్లి విర్యాలని ఆకాంక్షించారు. ప్రపంచం ఈరోజు భారతీ–య సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి చూపుతుందని, కాబట్టి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ కుటుంబ వ్యవస్థకు మార్గ నిర్దేశం చేస్తున్నాయని అన్నారు ఈరోజు ప్రపంచ శాంతికి భారతీయ సంస్కృతి మూలమని భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి చూపెడుతున్నాయని ప్రతి పౌరుడు తమ సంస్కృతి పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. మన సంస్కృతిలో మనకు అభివృద్ధికి సహకరిస్తున్న చెట్లను జంతువులను పూజ సంస్కృతి ఉ ందని అలాంటి ప్రకృతి పరిరక్షణ పండుగ హోలి అని అన్నారు సందర్భంగా ప్రతి పౌరుడు ప్రకృతి పరిరక్షణకు సరైనటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉ ందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# హోళీ పండుగ సంబరాల్లో మోత్కూర్ గ్రామస్తులు





**దోమ,మార్చి 25 (ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో చిన్నారులు,యువకులు రంగులు చల్లుకొని హోళీ పండుగ ను సంబరంగా జరుపుకున్నారు. ఈ హోళీ పండుగ ను ప్రతిఏటా ఫాల్గుణ మాసం మార్చినెలలో భారతీయులు దేశమంతా హిందూవులు జరుపుకునే పండుగ అయిన కూడా కులమతాలకు అతీతంగా అందరూ ఈ హోళీ పండుగ ను ఎంతో ఆనందంగా,ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ హోళీ పండుగ కు ముందు రోజు రాత్రి కాముని దహనం చేసి మరుసటిరోజు హోళీ పండుగ ను జరుపుకుంటారు. ఈ సందర్భంగా మోత్కూర్ గ్రామ అరుణోదయ యువజన సంఘం అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే భారతీయులందరకీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రసాయనాలతో కూడిన రంగులు వాడకుండా సహజంగా లభించే రంగలను మాత్రమే చల్లుకోవాలని అదేవిధంగా ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి చాలా ఎక్కువ గా ఉ ంటుంది కాబట్టి నీటిని వృధా చేయకూడదని,అదేవిధంగా యువత స్నానం చేయడానికి చెరువులు,కుంటల దగ్గరికి వెళ్లి ఈతరాని వారు నీటమునిగే ప్రమాదం ఉంటుంది కావున వారి వారి ఇళ్ళ దగ్గరే స్నానాలు చేసుకోవాలని అలాగే ఈ రంగులు చల్లుకొనే సమయంలో కళ్ళలో పడి కంటిచూపు కోల్పోయో ప్రమాదం ఉంటుంది కాబట్టి తగుజాగ్రత్తలు పాటించి హోళీ పండుగ ను జరుపుకోవాలని సూచించారు.

# హోలీ రోజు దారుణం..

## బిఆర్ఎస్ నేతపై కత్తితో దాడి





**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 25 (ప్రజా జ్యోతి):** గ్రామ మాజీ సర్పంచ్ పై పాత కక్షలు మనస్సులో పెట్టుకుని, అదును కోసం ఎదురు చూస్తున్న వ్యక్తి హోలీ వేడుకల్లో కత్తితో దాడి చేసిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామానికి చెందిన నారేగూడం కమాల్ రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా, అదే విధంగా గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. ఈ మధ్యనే సర్పంచ్ పదవి పూర్తి కాగా కమాల్ రెడ్డి వికారాబాద్ లో నివాసం ఉంటూ గ్రామానికి వెళ్లి వస్తుంటారు. అయితే కమాల్ రెడ్డి సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామానికి చెందిన కొత్త గడి నాగిరెడ్డి భార్య. లలిత మధ్య గొడవలు రాగా లలిత బంధువులు గత సంవత్సరం క్రితం గ్రామంలో పంచాయతీ పెట్టారు. సర్పంచ్ కావడంతో గ్రామ పెద్దగా కమాల్ రెడ్డి వెళ్లి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈక్రమంలోనే నాగిరెడ్డిని మందలించడం అదే సమయంలో లలిత బంధువులు నాగిరెడ్డిపై దాడి చేసే క్రమంలో తోపులాట జరుగగా నాగిరెడ్డి కింద పడి చెయ్యి విరిగింది. దీంతో కోపం పెంచుకున్న నాగిరెడ్డి కమాల్ రెడ్డిని నేను చంపుతానని గ్రామంలో చెప్పుకు తిరిగే వాడు. పలు సందర్భాల్లో దాడి చేయాలని కత్తి పెట్టుకుని తిరిగే వాడని అదును కోసం ఎదురు చూసిన నాగిరెడ్డి హోలీ కావడం కమాల్ రెడ్డి గ్రామానికి వెళ్లగా హోలీ ఆడే క్రమంలో గ్రామంలో ఒక్క సారిగా వచ్చి కత్తితో దాడి చేశాడు. ఆసమయంలో కమాల్ రెడ్డి చేయి అడ్డు పెట్టడంతో చేతుకు రక్తగాయాలు కాగా మెడ భాగంలో కొంత గాయమైంది. కొద్దిలోప్రాణాలతో బయట పడ్డ కమాల్ రెడ్డిని గమనించిన గ్రామస్తులు, బందువులు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడి సమాచారం అందడంతోవికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆసుపత్రికి వెళ్లి కమాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించారు. అంతే కాకుండా గ్రామస్తులు, బంధువులు, పార్టీ నాయకులుతో ఆసుపత్రి ఆవరణ నిండిపోయింది.

# బెల్టు షాపు పై పోలీసుల దాడి

**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం (ఆర్) %శ% రోడ్ దగ్గర గల గంగాధర్ హోటల్ లో సోమవారం రుద్రూర్ ఎస్సై అప్పారావు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుమారు 2277/– విలువ గల మద్యం సీసాలను స్వాధీన పరచుకొని హోటల్ యజమాని గంగాధర్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేపడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# పోపా ఆధ్వర్యంలో హోలీ వేడుకలు




**కోరుట్ల టౌన్, మార్చ్ 25 ( ప్రజాజ్యోతి )**కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పట్టణ పోపా ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించారు ఇట్టి హోలీ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా రాగ న్యాచురల్ కలర్ లతో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి హోలీ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తో పాటు పోప నాయకులు అందె శివప్రసాద్, నరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, ఆడెపు మధు, పద్మశాలి సంక్షేమ సంఘం నేతలు రుద్ర శ్రీనివాస్, జక్కుల ప్రసాద్, ముల్క ప్రసాద్, దండవేని వెంకట్, చిలువేరి విజయ్ ఎంబెరి సత్యనారాయణ, వాసం అజయ్, మార్గం ప్రతాప్ రెడ్డి, పసుల కృష్ణప్రసాద్, తెడ్డు విజయ్ పలువురు పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.